క్లుప్తంగా

విజయగణపతికి పూజలు


ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో వేంచేసిన విజయగణపతి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

సంజీవని ఆంజనేయునికి పూజలు


పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బలగ మెట్టు వద్ద ఉన్న మారుతీ దార్బార్‌లోని సంజీవని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

మహిళా నేత అంబికకు పరామర్శ


అంబికతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గార:రామచంద్రాపురం పంచాయతీ మాజీ సర్పంచ్, మండల మహిళా సీనియర్ నాయకులు అంబటి అంబికకు ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఆమెను పరామర్శించారు. ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, ముంజేటి కృష్ణమూర్తి, సర్పంచ్‌లు పీస శ్రీహరిరావు, కన్వీనర్ పీస గోపి, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ, యాళ్ల నారాయణమూర్తి, పెదలాపు శ్రీరాములు, మార్పు పృథ్వీరాజ్, తమ్మిన అప్పలరాజు, శిమ్మ ధర్మరాజు, తెలుకోటి అప్పలరాజు, రుప్ప శ్రీనివాసరావు ఉన్నారు.

రెడ్‌క్రాస్ సభ్యుల సేవాభావం


సత్యవతి మృతదేహాన్ని దహన సంస్కారాలకు తీసుకెళ్తున్న రెడ్‌క్రాస్ వలంటీర్లు

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ సభ్యులు సేవాభావాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో చనిపోయిన మహిళ మృతదేహానికి అంతిమసంస్కారాలు చేసి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. స్థానిక బలగవీధిలోని బొడెమ్మ కోవెల ప్రాంతంలో నివసిస్తున్న బొందిలి రవికుమార్‌సింగ్ తల్లి సత్యవతి అనారోగ్యంతో చనిపోయారు. తల్లి మృతదేహానికి అంతిమసంస్కారాలు నిర్వహించేందుకు రవికుమార్ సింగ్ వద్ద డబ్బుల్లేవు. దీంతో గొంటివీధిలోని మెప్మా ఆశ్రమ నిర్వాహకుడు శ్రీనివాసరావుని సంప్రదించగా ఆయన రెడ్‌క్రాస్ రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్‌మోహన్‌రావును సంప్రదించారు. ఆయన సూచన మేరకు రెడ్‌క్రాస్ వలంటీర్లు సాయి సుధాకర్, తవుడు తదితరులు సత్యవతి మృతదేహానికి అంతిమసంస్కారాలు దగ్గరుండి పూర్తిచేశారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులకు సందర్భంగా రవికుమార్ సింగ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

జగనన్న సురక్ష పేదల పాలిట వరం


వైద్యులతో మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణమూర్తి

గార: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలపాలిట వరమని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. కొర్ని పంచాయతీలో సర్పంచ్, పార్టీ కన్వీనర్ పీస గోపి అధ్యక్షతన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. జనరల్ వైద్యులు కేదార్‌నాథ్, ఆర్థోపెడిక్స్ దీపక్, గార పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షబ్నమ్‌లు రోగులకు వైద్య సేవలందించారు. అవసరమైన వారికి మందులతో పాటు రోగి కోరుకున్న కార్పొరేట్ వైద్యానికి పంపించేందుకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీస శ్రీహరిరావు, మార్పు పృథ్వీరాజ్, తమ్మిన అప్పలరాజు, వలంటీర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

మోసకారి చంద్రబాబును నమ్మవద్దు


- ఆసరా వేడుకల్లో మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


రణస్థలం: ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

గార: ఎన్నికల ముందు మహిళలకు లేనిపోని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా మాటతప్పిన చంద్రబాబును మరోసారి నమ్మి మోసపోవద్దని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి సమన్వయకర్తగా ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన లింగాలవలస జంక్షన్‌లో మంగళవారం నిర్వహించిన నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా పేరిట రుణమాఫీ నగదును బ్యాంకుల్లో జమ చేశామన్నారు. చంద్రబాబు మాత్రం ఇచ్చిన ఏ హామీని కూడా నెరవేర్చలేదన్నారు. 2014కి ముందు చంద్రబాబు, వారి నాయకులు గ్రామాల్లోకి వచ్చి రుణమాఫీ వస్తుందని చెప్పి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామన్నారు. త్వరలోనే చేయూత పథకంతో మళ్లీ మీ వద్దకు వస్తామన్నారు. మమ్మల్ని ఓడించండి అని చెప్పేందుకు వచ్చిన అన్ని పార్టీల నాయకులతో తమకు వ్యక్తిగత తగువుల్లేవన్నారు. ప్రజలకు సీఎం జగన్ మంచి చేయడాన్ని వాళ్లు తప్పుగా భావిస్తున్నారన్నారు. కళ్లబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్ష నాయకుల హామీలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ పీస గోపి, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు రుప్ప శ్రీనివాసరావు, శిమ్మ ధర్మరాజు, ముద్దాడ గోవిందరావు, కోనాడ నర్సింహులు, అంబటి చినబాబు, జోగి అప్పలస్వామి, గొలివి కొండలరావు, ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ, పీస శ్రీహరిరావు, కొయ్యాన నాగభూషణం, మార్పు రమణ, పెదలాపు మల్లేసు, బి. లలిత, టి. అప్పలరాజు, ఎంఎంస్ అధ్యక్షురాలు పసుపులేటి లక్ష్మి, ఏపీఎం భాగ్యలత ఉన్నారు.

మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

రణస్థలం: మహిళలు ఆర్థికంగా బలపడితేనే ఆ కుటుంబం అభివృద్ధి సాధిస్తోందని బలంగా నమ్మిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సూర్య స్కూల్ పక్కన మండల స్థాయిలో నాల్గో విడత ఆసరా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. 2040 స్వయం సహాయక సంఘాల్లోని 22,122 మంది మహిళలకు నాలుగు విడతల్లో వైఎస్సార్ అసరా పథకం ద్వారా రూ.18,01,49,506 కోట్లు రుణ మాఫీ చెక్కు అందజేశారు. వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత పథకం ద్వారా రూ.18,750 అందజేస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఇచ్చినమాట ప్రకారం నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారన్నారు. మేలు జరిగిందంటేనే ఓటు వేయండి అని నిజాయితీగా చెబుతున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజని, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏపీఎం వెంకటరత్నం, ఇన్‌చార్జి ఎంపీడీఓ ధనుంజయరావు, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, మండల నాయకులు చిల్ల వెంకటరెడ్డి, రెడ్డి విశ్వేశ్వరరావు, చినరామినాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, గురాన మానస, గొర్లె అప్పలనాయుడు, కిల్లారి రమణ, మహిళ మండలి అధ్యక్షురాలు రామిశెట్టి లక్ష్మి, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, వెలుగు ఏపీ రవికుమార్, సీసీలు, పీఎఫ్‌లు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


గార: మహిళ సంఘ ప్రతినిధులుకు ఆసరా చెక్ అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు


గార: హాజరైన డ్వాక్రా మహిళలు


రణస్థలం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

'వారికి ఓటేస్తే మన చేయిని నరుక్కున్నట్టే'


శ్రీకాకుళం రూరల్: కళ్లేపల్లిలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు


శ్రీకాకుళం రూరల్: హాజరైన అక్కచెల్లమ్మలు


శ్రీకాకుళం రూరల్: మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: భవిష్యత్‌లో జరగబోయే ఎన్నికలు ధనవంతులు, పేదవారికి మధ్య మాత్రమేనని.. టీడీపీ నాయకుల మాయమాటలువిని వారికి ఓటు వేస్తే మన చేయి మనం నరుకున్నట్టేనని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పొరపాటున వారు అధికారంలోకి వస్తే మన పీకకు ఉరి పడినట్లేనని వ్యాఖ్యానించారు. కళ్లేపల్లి, కల్లిపాలెం, పెదగనగళ్లవానిపేట, కుందువానిపేట గ్రామాలకు చెందిన డ్వాకా మహిళతో కళ్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మంత్రి ధర్మాన మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో మహిళలకు ఆసరా డబ్బులు వేసి బ్యాంక్ అప్పులు తీర్చామన్నారు. ఎల్లో మీడియా రాతలన్నీ అబద్ధమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కులం, మతం, పార్టీ జెండా చూడకుండానే అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వర్తింపజేశామన్నారు. మీకు మేలు జరిగితేనే రానున్న ఎన్నిలోకల మరోసారి జగనన్న ప్రభుత్వానికి అధికారం ఇవ్వాలన్నారు. పాకిస్తాన్ వంటి దేశాల్లో ఉండిపోయిన మత్స్యకారులను రాష్ట్రానికి సురక్షితంగా తీసుకొచ్చామన్నారు. 2014లో చంద్రబాబు మోసపూరిత హామీలతో మహిళలను వంచించారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో మూడు సిలిండర్ల పేరిట మోసం చేసేందుకు టీడీపీ నాయకులు వస్తారని.. వారిని నమ్మవద్దన్నారు. మాటకు కట్టుబడి ఉన్న వ్యక్తి సీఎం జగన్ మాత్రమేనన్నారు. పార్టీ యువనాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న ఎన్నికలకు మహిళలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనువాసరావు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, సర్పంచ్‌లు గంగు నరేంద్రకుమార్, చిట్టి రవికుమార్, సూరాడ సూర్యం, రుప్ప అప్పలసూరి, కనుగుల అప్పలనాయుడు, లోలుగు శ్రీనివాసరావు, బాబు, ఏపీఎం సుజాత, మూల క్రిష్ణవేణి సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

కరోనా వేళ ప్రజలను ఆదుకున్న సీఎం జగన్


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మహిళలకు చెక్ అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కరోనా వంటి కష్టకాలంలో వలంటీర్ల ద్వారా ఇంటింటికీ మందులు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రతి ఇంటికి కావాల్సిన సరుకులను తొమ్మిది నెలలు అందించి ఆదుకున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు సీఎం జగన్ డబ్బులు పంచేస్తున్నారు.. పంచేస్తున్నారని చెబుతున్నారే తప్పా దోచేస్తున్నారనే మాట ఎక్కడా అనలేకపోతున్నారన్నారు. నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా పథకం కింద డ్వాక్రా రుణాలు తీర్చడం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించామన్నారు. శ్రీకాకుళం నగరంలోని టౌన్‌హాల్‌లో గుడివీధి, దమ్మలవీధి, మహాలక్ష్మీనగర్‌కాలనీ, మండలవీధి, చంపాగల్లవీధి సచివాలయాల పరిధిలో డ్వాక్రా గ్రూపులతో మంగళవారం నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. విపక్ష నేతల మాటలను నమ్ముకుంటే ప్రజలకు బోడిగుండే మిగులుతోందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకుని పాలించేందుకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. అధికారం కోసం అబద్ధాలు చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, మొక్కుబడిగా పసుపు కుంకుమంటూ ఇస్తే మహిళలు దాన్నిగ్రహించి కంట్లో కారం కొట్టారన్నారు. మాట మీద నిలబడే వ్యక్తి సీఎం జగన్ ఒక్కడేనన్నారు. మాట నిలబెట్టుకోలేని వ్యక్తి చంద్రబాబు అని అందరికీ తెలిసి వచ్చిందన్నారు. 2019లో ఓటు వేసి ఎన్నుకున్న ఈ ప్రభుత్వం గడువు పూర్తి కావస్తోందన్నారు. గత ప్రభుత్వ పాలనను, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన చూశాక ఈసారి ఎన్నికల్లో ఎవరికి తాళం ఇవ్వాలో ప్రజలకే అర్థమవుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయంపైనే ప్రభుత్వాలు ఏర్పడతాయన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజాధనం దోపిడీకి గురైందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఆకలి తీర్చి.. కన్నీరు తుడిచి.. గౌరవం పెంచి పని చేసిన సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. ప్రతిపక్షాలు ఇచ్చే హామీలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, పార్టీ నాయుకులు చల్ల శ్రీనివాస్, పి.సుగుణారెడ్డి, కర్నేన పద్మ, గుంట జ్యోతి, పాపారావు, నక్క రామరాజు, తారక్ లంక రమేష్ ఉన్నారు.

ప్రత్యేక హోదా ఇవ్వకుండా బీజేపీ అన్యాయం చేసింది


నినాదాలు చేస్తున్న వామపక్ష నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రానికి అన్యాయం చేసిందని ప్రత్యేక హోదా సాధన సమితి జిల్లా అధ్యక్షుడు జి.నర్సునాయుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్ అన్నారు. ప్రత్యేక హోదా విభజన హామీల అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విభజన హామీలను అమలు చేయాలని, ఉత్తరాంధ్ర, రాయలసీమకు కేబీకే, బుందేల్‌ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీను విడుదల చేయాలన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీ, దానికి మద్దతు పలుకుతున్న పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. సీఐటీయూ కోశాధికారి అల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాముడు మనందరికీ ఆదర్శం


వేంకటేశ్వరస్వామి ని దర్శించుకుంటున్న చిన జీయరు స్వామి

శ్రీకాకుళం కల్చరల్: రాముడు మనందరికీ ఆదర్శంగా నిలుస్తారని త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామిజీ అన్నారు. స్థానిక డీసీసీబీ కాలనీలోని భూసమేత వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులతో అనుగ్రహభాషణ చేశారు. అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ట చేయబడిన ఈ నేల చరిత్రలో నిలచిపోయిన కాలంగా నిలుస్తోందన్నారు. ముందుగా మాధవమోటార్స్ సెంటర్ నుంచి ద్విచక్ర వాహనాలతో ఆలయం వరకు తీసుకువచ్చారు. ఏఎస్పీ విఠలేశ్వరరావు, దుప్పల వెంకటరావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి కోరుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు పేకేటి రామారావు, పడాల ప్రతాప్‌కుమార్‌లు మాట్లాడుతూ.. సీపీఎస్, జీపీఎస్‌లను రద్దు చేయాలని, పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు తాతారావు, జిల్లా ట్రెజరర్ బోకర దుర్యోధన, అదనపు కార్యదర్శి శ్యామ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నూకరాజు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం


రక్తదానం చేసిన యువకులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న మోహన్‌రావు

జి.సిగడాం: మండలంలోని ఆనందపురం గ్రామంలో పొగిరి వీధిలో మంగళవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. 25 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు ధ్రువపత్రాలను వైఎస్సార్‌సీపీ మండల నాయకులు చిత్తిరి మోహన్‌రావు అందించారు. గ్రామ సర్పంచ్ చిత్తిరి మంజు, రెడ్‌క్రాస్ జాతీయ యువజన పురస్కార అవార్డు గ్రహిత పెంకి చైతన్య, చిత్తిరి రాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రణస్థలం: స్థానిక సబ్ స్టేషన్ పరిధి 11 కేవీ కమ్మసిగడాం ఫీడర్‌లో ఈ నెల 31న విద్యుత్ మరమ్మతులు చేయనున్నామని ఈఈ ఎస్.బయ్యన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండములగాం, కమ్మసిగడాం, దేవరాపల్లి, వెల్లురాయి, అర్జునవలస తదితర గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

భూ సర్వేతో సమస్యల పరిష్కారం


మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మణరావు

జి.సిగడాం: భూ సర్వేకు రైతులు, ప్రజలు సహకరించి సమస్యలు పరిష్కరించుకోవాలని సంతవురిటి గ్రామ సర్పంచ్ బుడారి లక్ష్మణరావు కోరారు. సంతవురిటి గ్రామ సచివాలయంలో మంగళవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. సర్వే చేసేందుకు వచ్చిన అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు. భూసర్వే డిప్యూటీ తహసీల్దార్ కొత్తపల్లి గాయత్రి, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, చందనాల రంగరావు, వీఆర్‌ఓ శ్రీనివాసరావు, సచివాలయం సర్వేయర్ పావని, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం కార్పొరేషన్ ఏసీపీగా వరహాలబాబు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌కంట్రీప్లానింగ్ విభాగం అసిస్టెంట్ సిటీప్లానర్ (ఏసీపీ) గా వి.వరహాలబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన ఏఈఆర్‌వో ఆర్‌ఎంసీగా రాజమహేంద్రవరంలో పనిచేస్తూ బదిలీపై శ్రీకాకుళం రానున్నారు. ప్రస్తుతం శ్రీకాకుళం ఏసీపీగా పనిచేస్తున్న ఎస్.హరిబాబును రాజమండ్రి బదిలీ చేశారు.

గాంధీమార్గం అనుసరణీయం

- ఏఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏఎస్పీ విఠలేశ్వరరావు, కమిటీ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: యువత మహాత్మాగాంధీ ఆశయసాధన, ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఏఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు అన్నారు. స్థానిక శాంతినగర్‌కాలనీలోని గాంధీ మందిరం మూడో వార్షికోత్సవం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు గాంధీ అనికొనియాడారు. మహాత్ముని అడుగుజాడల్లో నడవమే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల విగ్రహాలను ఒకే చోట చేర్చి మందిరం నిర్మించడం అద్భుతమని కొనియాడారు. ఈ సందర్భంగా బాదుర్లపేటకు చెందిన భజన బృందం ఆలపించిన కీర్తనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు జామి భీమశంకర్, నటుకుల మోహన్, సురంగి మోహనరావు, నిక్కు అప్పన్న, మహీబుల్లా ఖాన్, బరాటం లక్ష్మణరావు, బి.మల్లేశ్వరరావు, వి.జగన్నాథంనాయుడు, పి.అప్పారావు, కె.మురళీధర్, వేణుగోపాల్, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, బెజ్జిపురం ప్రసాదరావు, పొన్నాడ రవికుమార్, జి.చిన్నారావు, వి.జి.కె.మూర్తి, వరలక్ష్మి, ఎంఎస్ఎస్ గుప్త, నక్క శంకరరావు, మెట్ట అనంతం బట్లు, కె.పద్మావతి ఉన్నారు.

గాంధీకి ఘనంగా నివాళులు


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాలలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ శంకర్‌నారాయణ తదితరులు

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ కె.శివశంకర్ తదితరులు


శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్‌అసోసియేషన్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, ప్రతినిధులు


రణస్థలం: గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ పిన్నింటి రజని, వైఎస్సార్‌సీపీ నాయకుడు పిన్నింటి సాయికుమార్


ఎచ్చెర్ల క్యాంపస్: ఆర్‌జీయూకేటీ క్యాంపస్‌లో జాతిపిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ కె.వి.జి.ధనబాలాజీ, సిబ్బంది

3న మండల సమావేశం

రణస్థలం: ఫిబ్రవరి 3వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పిన్నింటి రజని ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలన్నారు.